
క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు


దోమలపెంట చర్చి


కొల్లాపూర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అధికారులు, నాయకులు

దోమలపెంట: యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మంగళవారం దోమలపెంటలోని చర్చిని రంగురంగు విద్యుత్ దీపాలు, క్రిస్మస్ స్టార్‌తో సుందరంగా ముస్తాబు చేశారు. రాత్రి పదకొండు గంటల నుంచి ఒంటి గంటల వరకు చర్చిలో ప్రత్యేక ఆరాధన క్రిస్మస్ కేక్ కటింగ్ ఉంటుందని చర్చి పాస్టర్ రెవె.డా.వి.ఆశీర్వాదం తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

కొల్లాపూర్: కొల్లాపూర్‌లోని ఎస్‌ఎం గార్డెన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ చర్చిలకు సంబంధించిన పాస్టర్లు వేడుకలకు హాజరయ్యారు. క్రిస్మస్ కేకును కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు విష్ణువర్ధన్‌రావు, ఎక్బాల్, ఆర్ఐలు గోవిందరెడ్డి, జానయ్య, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, పసుపుల నర్సింహ, ఎక్బాల్ తదితరులున్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని మినిలీయం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వివిధ రకాల శాంత క్లాజ్ రూపంలో వచ్చి అలరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేణుధర్, డైరెక్టర్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

కాగితాలతో క్రిస్మస్ ట్రీ..

అచ్చంపేట రూరల్: ఆ చిన్నారి విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తమ సృజనాత్మకతకు పదును పెట్టారు. పట్టణంలోని ఇచ్‌డయాన్ స్కూల్‌లో 4వ తరగతి విద్యార్థి రేసోజు విఘ్నేష్, 6వ తరగతి విద్యార్థి నాగేందర్‌యాదవ్, 4వ తరగతి విద్యార్థి సిరిశివజ తెల్లటి కాగితాలను సేకరించి, వాటిపై రంగులు దిద్ది రెండు గంటల పాటు శ్రమించి క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేశారు. దానికి రంగురంగు లైట్లను అమర్చారు. శాంతా క్లాజ్ బొమ్మను తయారు చేశారు. చిన్నారుల ప్రతిభను పలువురు అభినందించారు.


కల్వకుర్తి క్రిస్మస్ వేడుకల్లో ఉపాధ్యాయులు


అచ్చంపేటలో చిన్నారులు తయారు చేసిన క్రిస్మస్ ట్రీ

క్లుప్తంగా

చికిత్స పొందుతూ గొర్రెల కాపరి మృతి



కల్వకుర్తి రూరల్: మండలంలోని తాండ్రా సమీపంలో ఈ నెల 17న బైక్ ఢీకొట్టడంతో గాయపడిన రామచంద్రయ్య (48) చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోస్టుమార్టం అనంతరం మంగళవారం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఈ ప్రమాదంపై బంధువు మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రామచంద్రయ్యది పాన్‌గల్ మండలంలోని కేతేపల్లి గ్రామం. గొర్రెల మేపు కోసం కల్వకుర్తి ప్రాంతానికి వలస వచ్చినట్లు ఎస్ఐ తెలిపారు. బైక్‌తో ఢీకొట్టిన నవీన్‌ది జడ్చర్ల మండలం చిన్నఆదిరాల అయితే కల్వకుర్తి పట్టణం, సుభాష్‌నగర్‌లో ఉంటున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో డీసీఎం గడ్డి దగ్ధం



కోడేరు: మండలంలోని బావాయిపల్లి గ్రామ సమీపంలో వరిగడ్డి తరలిస్తున్న డీసీఎం విద్యుదాఘాతంతో దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. వనపర్తి నుంచి పెద్దకొత్తపల్లి మండలం ఆదిరాల గ్రామానికి తరలిస్తున్న వరిగడ్డి డీసీఎం ప్రమాదవశ్తు తీగలపల్లి, బావాయిపల్లి గ్రామాల మధ్య విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి దగ్ధమైంది. వెంటనే చుట్టు పక్కల రైతులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దాదాపు రూ.20వేల ఆస్తినష్టం జరిగినట్లు పేర్కొన్నారు.

నీటి సమస్యపై ఆరాతీసిన ఎంపీడీఓ



పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్టలో మంచి నీటి సమస్యపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఎంపీడీఓ దేవేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్విని ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాటర్ మ్యాన్, కార్యదర్శితో ఎంపీడీఓ మాట్లాడి మిషన్ భగీరథ నీరు, స్థానిక నీరు ప్రజలకు నిత్యం అందేలా చూడాలన్నారు. ముందుముందు వేసవికాలం రానున్న సందర్భంగా ముందస్తుగా నీటి సమస్యను పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

డిపో అభివృద్ధికి కృషి చేయాలి



కొల్లాపూర్: డిపో అభివృద్ధికి ఆర్టీసీ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని కొల్లాపూర్‌లో డిపో మేనేజర్ ఉమాశంకర్ సూచించారు. మంగళవారం డిపో ప్రాంగణంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. డిపో పరిధిలో అత్యధిక ఇన్సెంటివ్ తీసుకున్న, ఈపీకే సాధించిన కండక్టర్లు, ఇంధనాన్ని పొదుపు చేసిన డ్రైవర్లకు, మెకానికల్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నజీర్, గౌసొద్దీన్, మద్దిలేటి నాయుడు, బీవీఆర్ రెడ్డి,మల్లేష్ తదితరులున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



నాగర్‌కర్నూల్ క్రైం: యువత క్రీడల్లో రాణించడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను డీఎస్పీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవడంతో పాటు రాణించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ కనకయ్యగౌడ్, ఎస్ఐ గోవర్ధన్, నవీన్, నరేష్, ప్రియదర్శిని పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూములు ఇవ్వం

● అధికారులను అడ్డుకున్న రైతులు


బైఠాయించిన రైతులు

తాడూరు: మండల కేంద్రంలో 167కే బైపాస్ రోడ్డు కోసం తాము భూములు ఇవ్వలేమని, మంగళవారం సర్వేకోసం వచ్చిన అధికారులను రైతులు అడ్డుకున్నారు. దళిత రైతుల భూముల దగ్గరకు వస్తే ఆత్మహత్యలతో పాటు ప్రాణాలు సైతం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కానీ భూములను కోల్పోవడానికి తాము సిద్ధంగా లేమని వారు హెచ్చరించారు. బైపాస్ లేకుండా ఊర్లోనుంచి వెళ్లడానికి అన్ని సదుపాయాలు ఉన్నాయని, కుట్రపూరితంగా ధనవంతుల భూములు వదిలేసి దళితుల భూముల మీదుగా 167కే బైపాస్ గుర్తించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వాపోయారు. జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న మండలంలో భూముల ధరలు పెరిగిపోయాయన్నారు. తమకు ఉన్న ఎకరా, రెండెకరాల భూములు వ్యవసాయం చేసుకోవడానికి అనుకూలంగా ఉన్నాయని, వాటితోనే జీవనం సాగిస్తున్నామన్నారు. భూమి పోతే కుటుంబాలు రోడ్డున పడతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు కాశన్న, చింత సత్తి, కురుమూర్తి, ఆంజనేయులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యబీమాపై తపాలా ఉద్యోగుల అవగాహన


ఆరోగ్యబీమాపై అవగాహన కల్పిస్తున్న తపాలా ఉద్యోగులు

తెలకపల్లి: ఆరోగ్యబీమాపై ప్రజల్లో తపాలా ఉద్యోగులు అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజలకు తపాలా ధీమాపైన నాగర్‌కర్నూల్ తపాలా సబ్‌డివిజన్ అధికారి సృజన్ నాయక్ మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్యబీమా చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి ఈ బీమా ఎంతో అవసరమన్నారు. ఒక సంవత్సర కాలం రూ.2200 ప్రీమియం ఉంటుందని, ఇంట్లో నలుగురు సభ్యులకు రూ.15 లక్షల వరకు ఈ బీమా వర్తిస్తుందన్నారు. 18 సం.లు నుంచి 60 సం.లు ఉన్నవారు ఈ పాలసీకి అర్హులన్నారు. ఈ పాలసీ చేసిన 30 రోజుల తర్వాత ఇది వర్తిస్తుందన్నారు. మిగతా ప్రైవేటు పాలసీల కన్న ఈ తపాలా ఆరోగ్య బీమా ఎంతో తక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు, ఐపీపీబీ బ్రాంచ్ మేనేజర్ ఎస్ఎస్‌పీ ఎంఓలు మైమూద్‌ఖాన్, జగన్‌గౌడ్, బీపీఎంలు శంకరయ్య, పీ రాములు, రమాదేవి, మల్లేష్, వెంకటమ్మ, ఇందిరమ్మ, వీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరంలో రాచకొండ ఏసీపీ పూజలు



అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో మంగళవారం రాచకొండ ఏసీపీ కరుణాకర్‌రావు, శ్రీలత దంపతులు పూజలు నిర్వహించారు. గణపతిపూజ, శివుడికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అనంతరం నిత్యాన్నదానం కోసం రూ.5,116లు అందించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విధులకు సకాలంలో హాజరుకావాలి



నాగర్‌కర్నూల్ క్రైం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది విధులకు సకాలంలో హాజరుకావాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.వెంకటదాసు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేసి పరిసరాలను ప్రకృతి పరంగా ఔషధ మొక్కలు పెంచుతూ, పరిసరాల శుభ్రత పాటించాలని వైద్యాధికారికి, సిబ్బందికి సూచించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి 30 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికీ డయాబెటిక్, బీపీ పరీక్షలు నిర్వహించి రోగులను గుర్తించాలన్నారు. ఇటీవల రెగ్యులర్‌గా నియామకమైన వైద్యులు, ఇతర సిబ్బంది ఆరోగ్య సేవలు అందించడంలో మెరుగ్గా పనితీరు ఉండాలని కోరారు. అవుట్ పేషెంట్ విభాగంలో వచ్చిన రోగుల రక్త నమూనాలను సేకరించి తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్‌కు పంపి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆయన వెంట పెద్దముద్దునూరు వైద్యాధికారి డాక్టర్ వాణి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

ఏనుగు ఆకారంలో గేదె దూడ జననం



బిజినేపల్లి: నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని గంగారంలో ఒక గేదె శనివారం సాయంత్రం ఏనుగు ఆకారంలో దూడకు జన్మనిచ్చింది. గ్రామానికి చెందిన రైతు మల్లేపల్లి అంజన్‌రెడ్డికి పాడి గేదెలున్నాయి. అందులో ఒక గేదెకు జన్మించిన దూడ తలకు తొండం, ఏనుగు ఆకారంలో తల, ఏనుగును పోలిన చర్మం ఉంది. ఆ దూడ పుట్టిన కొద్ది గంటల్లోనే మరణించింది. యజమాని ఆ దూడకు అంత్యక్రియలు నిర్వహించారు.

మహిళలు సంఘాల్లో నమోదు చేసుకోవాలి


జప్తీ సదగోడులో మహిళా సంఘాల ఏర్పాటుపై సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఉప్పునుంతల: గ్రామంలో 18 ఏళ్ల పైబడిన మహిళలు స్వయం సహాయక సంఘాల్లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఎంపీడీఓ మోహన్‌లాల్ సూచించారు. మంగళవారం మండలంలోని జప్తీ సదగోడులో వందశాతం మహిళలను సంఘాల్లో చేర్పించడానికి నిర్వహించిన సర్వేలో ఎంపీడీఓ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం సైదులు, పంచాయతీ కార్యదర్శి అల్లాజీ, సీసీలు మల్లేష్, జైహింద్, గోపాల్, గ్రామ సంఘం లీడర్లు, సంఘం బుక్‌కీపర్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

తాడూరు: మహిళా సంఘాల సభ్యులు మహాలక్ష్మీ గ్రూపులలో చేరి ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీఓ బ్రహ్మాచారి అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన మహిళా సంఘాల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం శేఖర్, సీసీలు పార్వతమ్మ, లక్ష్మణ్, సంఘాల మహిళా సభ్యులు పాల్గొన్నారు.

పిల్లలపై వేధింపులు అరికడదాం


మాట్లాడుతున్న హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య

తెలకపల్లి: పిల్లలపై లైంగిక వేధింపులు, ఇతర వేధింపులను అరికట్టాలని షీ టీం హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య అన్నారు. మంగళవారం తెలకపల్లి సీఏల్‌ఆర్ విద్యా సంస్థల్లో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధైర్యంగా చదువుకోవాలని, ఎలాంటి లైంగిక వేధింపులకు గురికాకుండా జాగ్రత్త పడాలన్నారు. కార్యక్రమంలో భరోసా సెంటర్ శ్రీ విద్య, షీ టీం సభ్యుడు వెంకటేష్, ప్రిన్స్‌పాల్ ప్రకాష్‌రెడ్డి, కోనేరు సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, మొబలైజర్ రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో బస్సుజాతా నాగర్‌కర్నూల్‌కు వచ్చిన సందర్భంగా పూలమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నుంచి పోస్టాఫీస్ వరకు బతుకమ్మలు, బోనాలు నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తాలో సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 18వేల కనీస వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని, ఆశలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్ కూడా ఇవ్వాలని, ఏఎన్‌ఎంలకు కూడా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బస్సు జాతా బృందం నాయకులు సునీత, సాధన, గంగమణి, పద్మ, బాలమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వర్దం పర్వతాలు, సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఉపాధ్యక్షులు ఈశ్వర్, మల్లేష్, కొంపల్లి అశోక్, కేవీపీఎస్ నాయకులు అంతటి కాశన్న, డీవైఎఫ్ఐ నాయకులు మధు, ఆశావర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, కార్యదర్శి చెన్నమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, ఉపాధ్యక్షురాలు స్వప్న, శ్రీదేవీ, శివలీల, కృష్ణవేణి పాల్గొన్నారు.

జనవరి 29 నుంచి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు


మాట్లాడుతున్న నాయకులు

కొల్లాపూర్: కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సొంత ఖర్చులతో చేపట్టిన ఈదమ్మ గుడి పునర్నిర్మాణ పనులు తుదిదశకు చేరారు. ఈదమ్మ దేవత విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు జనవరి 29 నుంచి ప్రారంభమవుతాయని పునర్నిర్మాణ కమిటీ నాయకులు వెల్లడించారు. 29న గణపతి పూజ, 30న కృష్ణశిలతో తయారు చేసిన ఈదమ్మ దేవతామూర్తి విగ్రహాన్ని పట్టణంలో ఊరేగింపు చేపట్టనున్నట్లు తెలిపారు. 31న ఈదమ్మ దేవత పునఃప్రతిష్ఠ జరుగుతుందన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సాంబశివుడుయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీనివాసులు, కమిటీ నాయకులు సాకలి నర్సింహ్మ, బిజ్జ వేణు, గుగ్గిళ్ల రమేష్, మూగి వెంకటస్వామి, మొట్టె నర్సింహ, చక్రినాయుడు, కురుమూర్తి ఉన్నారు.

పాలెం వెంకన్న సన్నిధిలో 'తోటపల్లి' కుటుంబం


పాలెం శ్రీవేంకన్న సన్నిధిలో తోటపల్లి కుటుంబ సభ్యులు

బిజినేపల్లి: పాలెం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజల సందర్భంగా గ్రామ అభివృద్ధికర్త తోటపల్లి సుబ్రమణ్యంశర్మ కూతురు వరలక్ష్మి కుటుంబ సభ్యులు మంగళవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మి, వేణుగోపాలశర్మ దంపతులను ఆలయ అర్చక బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పాలెం గ్రామ అభివృద్ధి, సామాజిక అభివృద్ధిలో తోటపల్లి సుబ్రమణ్యం చేసిన సేవల్ని గుర్తు చేసుకున్నారు. వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల నిర్మాణం, ఆధునిక హంగులతో ప్రయాణ ప్రాంగణం, పోస్టాఫీసు, ప్రభుత్వ ఆస్పత్రి, వ్యవసాయ కళాశాల, వేల కుటుంబాలకు ఉపాధి కోసం పరిశ్రమల స్థాపన వంటి వాటిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, అర్చకులు జయంత్, శుక్ల, చక్రపాణి, ఆలయ సిబ్బంది బాబయ్య, భక్తులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: నాగర్‌కర్నూల్ పట్టణంలో కేంద్రమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో చేసిన అనుచిత వ్యాఖ్యలకు బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. పాత మార్కెట్‌యాడ్ నుంచి నాగనూల్ చౌరస్తా వరకు, అక్కడి నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి మహనీయుల ఫొటోలతో ఈ ర్యాలీని కొనసాగించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్ మాట్లాడారు.

పెంట్లవెల్లి: దేశ ప్రజలకు బీజేపీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని పీవీ రావు, మాలమహానాడు రాష్ట్ర నాయకులు గోవురాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెంట్లవెల్లిలో కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు అంబేడ్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకటేష్, తిరుపతయ్య, చెన్నకేశవులు, గోపాలకృష్ణ, షరత్, శివరాములు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



కల్వకుర్తి టౌన్: హాస్టల్ విద్యార్థులు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఉన్న వసతిగృహాలను, మరుగుదొడ్లు, వంటగది, డైనింగ్ పరిసరాలను ఆయన పరిశీలించి, శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కిరాణ సరుకులను పరిశీలించి, వాటిలోని నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివ ఉన్నారు.

అచ్చంపేట కోర్టులో ఈ-సేవా కేంద్రం ప్రారంభం



అచ్చంపేట రూరల్: పట్టణంలోని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో మంగళవారం నాగర్‌కర్నూల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి ప్రారంభించారు. సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజేందర్, వెంకట్ శెట్టి, మస్తాన్, వెంకటేశ్వరరావు, శ్రీధర్ రావు, సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన అథ్లెటిక్స్ ప్రతినిధులు



కల్వకుర్తి రూరల్: పట్టణంలో ఈనెల 22వ తేదీన నిర్వహించిన పదో తెలంగాణ క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియప్ షిప్ విజయవంతం కావడంతో మంగళవారం అథ్లెటిక్స్ ప్రతినిధులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో శాలువాతో ఘనంగా సత్కరించారు చాంపియన్ షిప్ విజయవంతానికి సహకరించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అలీ షేక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్‌తో పాటు పాల్గొని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి స్వాములు కొండల్ చంద్రకాంత్, పరశురాములు, బిక్షపతి యాదవ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా బాబుపియర్స్

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా బాబుపియర్స్‌ను నియమించారు. ఈ మేరకు జిల్లా న్యాయశాఖ ద్వారా మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బాబు పియర్స్ గత 35 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ ఫ్రీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, లోక్ అదాలత్ సభ్యుడిగా పనిచేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పపడిపూజ

వెల్దండ: మండలంలో శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో మంగళవారం భక్తిశ్రద్ధలతో అయ్యప్పపడి పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నదానం నిర్వహించారు. సింగల్‌విండో వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి, బాలస్వామి, శ్రీనివాస్‌చారి, గురుస్వామి విష్ణుస్వామి, స్వాములు ఉన్నారు.

కలశాల ఊరేగింపు..

కల్వకుర్తిరూరల్: అయ్యప్పమాల ధరించిన స్వాములు మంగళవారం రాత్రి కల్వకుర్తిలో కలశాలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరగా పూర్తిచేయాలి


మండల కేంద్రంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ బ్రహ్మాచారి

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ బ్రహ్మాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. మండల కేంద్రం నుంచి 1057 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వాటి ఆధారంగా ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకోవాలని అన్నారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు కొండ్రావుపల్లి, మైలారం, నర్సాయిపల్లి, తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. సర్వే వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. సర్వేకు వచ్చే తమ సిబ్బందికి సహకరించాలని ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ఇళ్ల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలించిన డిప్యూటీ సీఈఓ..

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సోమశిల, మాచినేనిపల్లిలో గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను జిల్లా డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్ గ్రామాలను సందర్శించి పరిశీలించారు. ఆన్‌లైన్ ప్రక్రియను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో త్వరగా పూర్తి చేయాలని ఆయన గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ యంపీడీఓ మనోహర్ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.